1. Identify the correctly spelt word/words.

A. Governance

B. Envyronment

C. Manoeuvre

(a) A & B only

(b) A only

(c) A & C only

(d) B & C only

Correct Choice: (**c**)

2. Identify the word that is not close to the meaning of 'LETHARGY'.

(a) Vivacious

(b) Inactivity

(c) Weariness

(d) Lassitude

Correct Choice: (**a**)

3. Fill the blanks in the following sentence with appropriate articles.

European Union has passed irrevdcable bill during emergency session __

(a) A, a, an

(b) An, an, an

(c) The, an, an

(d) The, a, a

Correct Choice: (**c**)

4. Identify the grammatically incorrect sentence.

(a) The earth moves around the sun.

(b) The earth is moving around the sun.

(c) The earth move around the sun

(d) The earth has been moving around the sun.

Correct Choice: (**c**)

5. Identify the grammatically incorrect sentence.

(a) I haven't seen Prasad this week.

(b) I didn't see Prasad last week

(c) I am not seeing Prasad this week.

(d) I hadn't seen Prasad this week

Correct Choice: (**d**)

6. I should not get up early tomorrow,

(a) Should i

(b) May i

(c) Could i

(d) Shouldn't i

Correct Choice: (**a**)

7. Identify the grammatically correct sentence.

(a) We are going to watch 'Kshanam' movie on coming Friday.

(b) They went to Medaram by walk.

(c) I have been waiting at the bus stop since two hours.

(d) I drank tea just now.

Correct Choice: (**a**)

8. Identify the grammatically incorrect sentence.

(a) Read novels is my hobby.

(b) Walking on the grass is prohibited.

(c) One must have keen observation for drawing a cartoon.

(d) I cannot go on doing nothing

Correct Choice: (**a**)

9. Actress Shruti Haasan come with a new single album 'My Day In The Sun'.

(a) has, out

(b) will, out

(c) has, up

(d) has, in

Correct Choice: (**c**)

10. The story revolves Shiva and Deepa who are not interested getting married.

(a) around, for

(b) about, in

(c) about, for

(d) around, in

Correct Choice: (**d**)

11. New Zealand cricketer Martin Crowe passed away ----- fighting a long battle ---- cancer.

(a) with, about

(b) after, with

(c) after, due to

(d) for, with

Correct Choice: (**b**)

12. If i __ you, I would have grabbed the opportunity.

(a) am

(b) are

(c) were

(d) being

Correct Choice: (**c**)

13. Directions: Read the following sentence to find out whether there is any grammatical error in it or not. The error, if any is in one part of the sentence. The number of that part is the answer. If there is no error, the answer is (4), i.e. 'No Error'. (Ignore the errors of punctuation, if any).

Never 1 have listened (1) / to such beautiful music as the piece we heard (2) / in the concert last night. (3) / No error (4)

(a) 3

(b) 1

(c) 4

(d) 2

Correct Choice: (**b**)

14. Directions : Look at the underlined part of the sentence. Below the sentence there are three possible substitutions for the underlined part. If one of them is better than the underlined part, indicate your response against the corresponding number. If none of the substitutions improves the sentence, indicate "No improvement" as your response.

Mallesh's father wrote to him, "It is high time you start preparing for the forthcoming public service commission's examination."

(a) have started

(b) to start

(c) started

(d) No improvement

Correct Choice: (**c**)

15. Select the sentence that is grammatically correct.

(a) I have to usually reach the office by 9.30.

(b) Usually I have to reach the office by 9.30.

(c) I 1 have to reach the office by 9.30 usually.

(d) I usually have to reach the office by 9.30.

Correct Choice: (**b**)

16. Shakespeare, (a/an) _ writer, entertained audiences by writing many tragic and comic plays.

(a) numeric

(b) obstinate

(c) dutiful

(d) prolific

Correct Choice: (**d**)

17. ఈ ప్రశ్నలో ఒక నంబర్ సిరీస్ ఇవ్వబడింది. ఈ నంబర్ సిరీస్ ను అనుసరిస్తూ ఇంకో సంబర్ సిరీస్ (25), (A), (B). (C), (D) మరియు (E) ఇవ్వబడింది.

10, 15, 30, 15, 225, 787.5

25 , (A), (B), (C), (D), (E)

ఈ క్రింది వాటిలో ఏది సరైనది కాదు ?

(a) E = 1869.75

(b) A = 37.5

(c) D = 562.5

(d) C = 187.5

Correct Choice: (**a**)

18. క్రింది పట్టిక లోని సంఖ్యలు ఒక పద్ధతిలో ఉన్నాయి. వాటిని పరిశీలించి, ప్రశ్నార్ధక (?) స్థానంలో ఏ సంఖ్యలు వస్తాయో కనుక్కోండి.

| | | |
|---|---|---|
| 7 | 14 | 42 |
| 14 | 28 | 84 |
| 28 | 56 | 168 |
| ? | ? | ? |

(a) 168, 336, 504

(b) 56, 112, 168

(c) 56, 112, 336

(d) 56, 102, 204

Correct Choice: (**c**)

19. క్రింది నాలుగింటిలో మూడు ఒక సమూహంగా ఉన్నాయి. ఆ సమూహానికి చెందసది ఏది ?

ఆకాశము, నిప్పు, గాలి, నిరు

(a) నిప్పు | (b) నీరు
(c) ఆకాశము | (d) గాలి

Correct Choice: (**c**)

20. క్రింది సిరీస్ లో 100వ స్థానంలో ఏ అక్షరం వస్తుంది ?

AABABCABCDABCDEABCDEF............

(a) I | (b) J
(c) P | (d) Q

Correct Choice: (**a**)

21. ఒక కోడ్ భాషలో 'FTPDAQYRCX ' ని 'EQUGCOWBQX 'గా సూచిస్తే, 'HANAMKONDA' ను ఆ కోడ్ భాషలో ఎలా సూచించాలి ?

(a) GYPIGFRIMA | (b) GYBIOZCIMA
(c) BOBIOIZCMN | (d) BOBIOHACMN

Correct Choice: (**c**)

22. ప్రతి వృత్తానికి వ్యాసం 20 సె.మీ ఉంటే, చతురస్రం ఎంత వైశాల్యాన్ని కలిగి ఉంది ?



(a) 640 sq. cm | (b) Π 1600 sq. cm
(c) 6400 sq. cm – Π 1600 sq. cm | (d) 6400 sq.cm

Correct Choice: (**c**)

23. ప్రశ్నార్థక స్థానంలో ఏమి వస్తుంది ?

$(899 + 1111 \times 11 - 2120) + 11 = 10^{?} + 100$

(a) 100000 | (b) 3
(c) 4 | (d) 5

Correct Choice: (**c**)

24. ఒక ప్రశ్న మరియు రెండు ప్రకటనలు ఉన్నాయి. ఇచ్చిన ప్రశ్నకు సరైన సమాధానాన్ని రాబట్టడంలో ఉపయోగపడే ప్రకటనలను గుర్తించండి. వాటిని జాగ్రత్తగా చదివి. సమాధానాన్ని నిర్ణయించండి. ఒక వరుసలో ఐదుగురు పిల్లలు P, Q R, S మరియు T ఉన్నారు. మధ్యలో ఎవరు ఉన్నారు?

A. T కి కుడి ప్రక్క వెంటనే S ఉన్నాడు మరియు T కి ఎడమప్రక్క వెంటనే Q ఉన్నాడు.

B. వరసలో ఎడమ వైపు చివరన Q ఉన్నాడు.

(a) A మాత్రమే సరిపోతుంది. | (b) B మాత్రమే సరిపోతుంది.
(c) A&B రెండూ అవసరమే. | (d) A, B రెండూ సరిపోవు.

Correct Choice: (**c**)

25. $A > B > C = D \leqslant E > F$ సత్యమైతే, ఈ క్రింది వాటిలో ఏది ఖచ్చితంగా సత్యమవ్వాలి?

(a) C < A | (b) F = D
(c) D > A | (d) A > F

Correct Choice: (**a**)

26. ఒక ఘనానికి ఆరు పార్శ్వా లకు 1 నుంచి 6 వరకు పార్శ్వా నికి ఒక అంకె చొప్పున ఉన్నాయి. 1 కి 5 మరియు 3 ప్రక్కన ఉన్నాయి. 5 కి 1, 2, మరియు 4 ప్రక్కన ఉన్నాయి. 6 కి 2, 1, 3 మరియు 4 ప్రక్కన ఉన్నాయి. 3 కి 1 మరియు 4 ప్రక్కన ఉన్నాయి. క్రింది వాటిలో ఏది వ్యతిరేక పార్శ్వ జత కాదు ?

(a) 1 & 4

(b) 3 & 2

(c) 5 & 6

(d) 2 & 1

Correct Choice: (**d**)

27. ఒక కోడ్ భాష లో "PNT" అనగా "You are Smart" "QPT" అనగా "You look smart", మరియు "PYQ" ఆసగా "I look smart". ఈ క్రింది వాటిలో "Smart" ను సూచించే కోడ్ ఏది?

(a) N

(b) Y

(c) T

(d) P

Correct Choice: (**d**)

28. సూచనలు : ఒక బహుళ అంతస్తుల భవనంలో ఆరు కుటుంబాలు (షా, వర్మ, మిత్రా, కృష్ణన్, అయ్యంగార్ మరియు పటేల్) ఆరు వివిధ అంతస్తుల్లో (1 నుండి 6) అనగా ఒక్కొకరు ఒక్కొక్క అంతస్తులో నివసిస్తున్నారు. క్రింది ఇవ్వబడిన సూచనలను జాగ్రత్తగా చదివి ప్రశ్నకు సమాధానాన్ని ఇవ్వండి. "

(A) అయ్యంగార్ కుటుంబం 3 వ అంతస్తులో, వర్మ కుటుంబానికి పైన ఉన్నారు.

(B) షా మరియు మిత్రా కుటుంబాలు అందరికన్నా క్రింద కాని లేదా అందరికన్నా పైన కాని ఉన్నాయి. .

(C) షా మరియు కృష్ణన్ మధ్య అంతస్తులో ఇంకొకరు ఉన్నారు. పటేల్ కుటుంబం ఏ అంతస్తులో ఉంది?

(a) 6వ

(b) 5వ

(c) 4వ

(d) 2వ

Correct Choice: (**d**)

29. ఒక కోడ్ భాషలో (A) "M + N" అనగా "M, N కు తండ్రి"; (B) "M – N" అనగా "M, N కు తల్లి"; (C) "M ÷ N" అనగా "M, N కు సోదరుడు" మరియు (D) "M x N" అనగా "M, N కి సోదరి". అయితే, "M, N కు చిన్నాన్న పెద్దనాన్న " అని నిరూపించేది ఏది?

(a) M ÷ Q + N

(b) M ÷ Q + N

(c) M ÷ Q – N

(d) M x Q – N

Correct Choice: (**b**)

30. సూచనలు : ఈ ప్రశ్నలో రెండు ప్రకటనలు (Statements) మరియు నాలుగు నిర్ణయాలు (Conclusions) ఇవ్వబడ్డాయి. ఇచ్చిన ప్రకటనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ ఆ ప్రకటసలను పూర్తి నిజంగా భావిస్తూ ఏ నిర్ణయాలు ప్రకటన ఆధారంగా మరియు తర్కబద్ధంగా చేయబడినవో గుర్తించండి.

ప్రకటనలు : (A) అన్ని సింహాలు కుక్కలు.

B) కొన్ని కుక్కలు పులులు.

నిర్ణయాలు: (1) కొన్ని సింహాలు పులులు.

(ii) కొన్ని కుక్కలు సింహాలు..?

(iii) ఏ సింహం కూడా పులి కాదు.

(iv) అన్ని కుక్కలు సింహాలు..

(a) నిర్ణయం (i) మరియు (ii) మాత్రమే.

(b) నిర్ణయం (ii) మరియు (iv) మాత్రమే.

(c) నిర్ణయం (ii) మరియు (i) లేదా (iii) మాత్రమే

(d) అన్ని నిర్ణయాలు

Correct Choice: (**a**)

31. క్రింది నాలుగింటిలో మూడు ఒక సమూహంగా ఉన్నాయి. ఆ సమూహానికి చెందనది ఏది?

(a) GJL

(b) MPS

(c) SVX

(d) LOQ

Correct Choice: (**b**)

32. సూచనలు : ఓంకార్, ప్రకాష్ కురేషి, రాజన్ గ్రాఫ్, సునీల్ అనే ఆరుగురు స్నేహితులు ఒక వృత్తాకార టేబుల్ చుట్టూ కూర్చొన్నారు. క్రింది సూచనలను జాగ్రత్తగా చదివి సమాధానాన్ని ఇవ్వండి.

(A) ప్రకాష్ మరియు రాజన్ ఒకరికి ఎదురుగా ఇంకొకరు లేరు.

(B) కురేషి మరియు సునీల్ ఒకరికి ఎదురుగా ఇంకొకరు లేరు.

(C) ప్రకాష్ కు ఎడమ వైపు సునీల్ ఉన్నాడు.

(D) రాజన్ కు కుడి వైపు కురేషి ఉన్నాడు.

(E) ఓంకార్, డ్రైఫ్ లు ఎదురెదురుగా కూర్చొన్నారు.

(F) ఓంకార్, కురేషి ల మధ్య ఒకరు ఉన్నారు.

ప్రకాష్ కు ఎదురుగా ఉన్నది ఎవరు ?

(a) గ్రాఫ్

(b) కురేషి

(c) రాజన్

(d) సునీల్

Correct Choice: (**b**)

33. క్రింద ఇచ్చిన సంబర్ సిరీస్ ను పరిశీలించండి. 111 తో ప్రారంభమై 201 తో అంతమయ్యే ఈ సిరీస్ లో మొత్తం ఎన్ని సంఖ్యలు ఉంటాయి?

111, 114, 117, 120, ....................201.

(a) 30

(b) 31

(c) 32

(d) 33

Correct Choice: (**b**)

34. పొడుగును వృత్తంతోనూ, అధ్యాపకులను . త్రిభుజంతోనూ, బలాన్ని చతురస్రంతోనూ సూచిస్తే ఏ సంఖ్య బలంగా ఉన్న అధ్యాపకులను మాత్రమే సూచిస్తుంది ?




(a) 3

(b) 4

(c) 5

(d) 6

Correct Choice: (**b**)

35. తన సోదరి నిషా పుట్టినరోజు ఏప్రియల్ నెలలో 19 తరువాత, 22 కు ముందు అని ఆషాకు గుర్తు. కాని ఆషా తండ్రికి నిషా పుట్టిన రోజు ఏప్రియల్ నెలలో 20 తరువాత, 24 కు ముందు అని గుర్తు. నిషా పుట్టినరోజు ఏప్రియల్ నెలలో ఏతేదిన?

(a) 20th

(b) 23rd

(c) 21st

(d) 22nd

Correct Choice: (**c**)

36. క్రింద ఇచ్చిన అక్షరాల అరమరికలో కుడి నుంచి 15వ అక్షరానికి ఎడమ వైపున ఉన్న 10 వ అక్షరం ఏది?

ABCDEFGHIJKLMNOPQRSTUVWXYZ

(a) B

(b) U

(c) Y

(d) V

Correct Choice: (**b**)

37. ఒక గడియారంలో 24 గంటల సమయంలో ఎన్నిసార్లు గంటల ముల్లు మరియు నిమిషాల ముల్లు ఒకదానికి మరొకటి వ్యతిరేక దిశలో ఉంటాయి?

(a) 21

(b) 22

(c) 24

(d) 23

Correct Choice: (**b**)

38. క్రింద ఇచ్చిన పై చార్టు పరిశీలించి ప్రశ్నకు సమాధానాన్ని ఇవ్వండి. 2015లో 'X' బ్రాండ్ జీన్స్ వివిధ దుకాణాలలో అమ్మకాలు పూర్తిగా అమ్ముడయిన సంఖ్య = 42000

A, B, C మరియు F దుకాణాలలో సరాసరిగా అమ్ముడైనవి




(a) 8820

(b) 8520

(c) 7820

(d) నిర్ణయం కాలేదు.

Correct Choice: (**a**)

39. మీనా పడమర వైపు 25 మీటర్లు నడిచింది. ఆ తరువాత తన ఎడమవైపుకు తిరిగి 20 మీటర్లు నడిచింది. ఆ తరువాత తన కుడివైపుకు తిరిగి 10 మీటర్లు నడిచింది. మళ్ళీ తన కుడి వైపుకు తిరిగి 20 మీటర్లు నడిచింది. మీనా మొత్తం ఎన్ని మీటర్లు నడిచింది మరియు చివరగా ఏ దిక్కును చూస్తున్నది?

(a) 65 మీటర్లు, తూర్పు

(b) 75 మీటర్లు, ఉత్తరం

(c) 75 మీటర్లు, దక్షిణం

(d) 65 మీటర్లు, పడమర

Correct Choice: (**b**)

40. హరప్పా ప్రజలు సముద్రాంతర వ్యాపార సంబంధాలు కలిగి ఉన్న దేశం ?

(a) సమర్ఖండ్

(b) శ్రీలంక

(c) మెసపటోమియా

(d) మలయా

Correct Choice: (**c**)

41. ప్రాచీన భారతదేశంలో ప్రసిద్ధ విద్యాకేంద్రంగా వెలసిల్లిన తక్షశిల ప్రస్తుతం ఎక్కడ ఉంది?

(a) బీహార్, ఇండియా

(b) రావల్పిండి, పాకిస్తాన్

(c) ఉత్తరప్రదేశ్, ఇండియా

(d) ఖాట్మండు, నేపాల్

Correct Choice: (**b**)

42. ప్రసిద్ధ ఉర్దూ మరియు పర్షియన్ కవి అయిన మీర్జా గాలిబ్ ఎవరికి సమకాలికుడు ?

(a) బహదూర్ షా జఫర్

(b) ఔరంగజేబ్

(c) జహంగీర్

(d) అక్బర్

Correct Choice: (**a**)

43. 2016, జూన్ 21న మరణించిన తెలంగాణ కవి గూడ అంజయ్యకు సంబంధం లేని పాట ఏది ?

(a) భద్రం కొడుకో, జర పయిలం కొడుకో

(b) ఊరు మనదిరా, పల్లె మనదిరా

(c) అయ్యోనివా నువ్వు అమ్మోనివా

(d) వీరులారా వందనం

Correct Choice: (**d**)

44. ఢిల్లీ సుల్తానుల కాలంలో కవి, సంగీతకారుడిగా ఉన్న వ్యక్తి ?

(a) అల్బెరూనీ

(b) ఇబ్నబతూతా

(c) బరాని

(d) అమీర్ ఖుస్రూ

Correct Choice: (**a**)

45. అఖిల భారత హరిజన సంఘాన్ని ప్రారంభించింది ?

(a) బాబు జగ్జీవన్ రామ్

(b) డా. బి. ఆర్. అంబేద్కర్ ,

(c) ఎం.కె.గాంధీ

(d) జ్యోతిబా పూలే

Correct Choice: (**c**)

46. ట్రాన్స్ జెండర్లకు పెన్షన్, గృహ వసతి, తిండి గింజలు వంటి సంక్షేమ ప్రయోజనాలు కల్పించిన మొదటి రాష్ట్రం ?

(a) కేరళ

(b) తమిళనాడులో

(c) ఒడిషా

(d) మణిపూర్,

Correct Choice: (**c**)

47. ప్రాచీన కాలంలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని. నిజామాబాద్ జిల్లా ఏ మహాజనపథంలో ఉంది ?

(a) అంగ

(b) కురు

(c) అస్మక,

(d) పాంచాలు

Correct Choice: (**c**)

48. “ఇండియా వర్సెస్ పాకిస్తాన్: వై కొంట్ వుయ్ జస్ట్ బి ఫ్రెండ్" పుస్తక రచయిత ఎవరు ?

(a) ఎం.జె. అక్బర్

(b) అఖిల్ శర్మ

(c) కుష్వంత్ సింగ్

(d) హుస్సేన్ హఖాని

Correct Choice: (**d**)

49. బుద్ధిస్ట్ సంస్కృతి, సంప్రదాయాల పండుగ "నపా" ఈ కింది రాష్ట్రాలలో దేనికి చెందుతుంది ?

(a) గుజరాత్

(b) ఒడిషా

(c) జమ్మూ , కాశ్మీర్

(d) మహారాష్ట్ర,

Correct Choice: (**c**)

50. "నేల, నాగలి, మూడెద్దులు" పుస్తక రచయిత ఎవరు ?

(a) సుద్దాల హనుమంతు,

(b) వరవర రావు

(c) బొజ్జా తారకం

(d) కాళోజీ నారాయణ రావు

Correct Choice: (**c**)

51. డబ్లు. హెచ్.ఓ ఈ మధ్య భారతదేశాన్ని "యాస్", మాటర్నల్ మరియు నియోనాటల్ టెటనస్ రహితంగా ప్రకటించింది. ఈ కింది వాటిలో దేని వల్ల "యాస్" వస్తుంది?

(a) బ్యాక్టీరియా

(b) ఫంగి

(c) వైరస్

(d) ప్రోటోజోవా,

Correct Choice: (**a**)

52. ఈ కింది కులాలలో ఎవరు గొంగడి నేస్తారు ?

(a) యాదవులు

(b) పద్మశాలీలు

(c) కురుమలు

(d) మేరలు

Correct Choice: (**c**)

53. ప్రధానమంత్రి జన ఔషధి యోజన (పి.ఎం.జె.ఎ.వై.)" కు సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిశీలించుము :

a. 2008లో ప్రారంభించిన ఈ పథకం, జెనెరిక్మం దుల ఔట్లెట్లను ప్రారంభించాలని చెపుతుంది.

b. భారత ప్రభుత్వ ప్రధాన ఆశయం పేదలకు, బలహీన వర్గాలకు తక్కువ ధరలో నాణ్యమైన మందులను అందజేయడం.

c. ఈ మధ్యకాలంలో 26 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 437 ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రారంభించింది.

పైన పేర్కొన్న వ్యాఖ్యలలో ఏది/ఏవి నిజం ?

(a) a మాత్రమే

(b) a&b

(c) a&C

(d) a, b &c

Correct Choice: (**d**)

54. ఈ కింది వారిలో 'మెస్రం' తెగ ఏ ఆదివాసీ సమూహంలో ఉంది?

(a) కోయలు

(b) చెంచులు

(c) గోండులు

(d) కొండ రెడ్లు

Correct Choice: (**c**)

55. "కొత్త పంతెన" పుస్తక రచయిత ఎవరు?

(a) అల్లం నారాయణ

(b) సుంకిరెడ్డి నారాయణ రెడ్డి

(c) కె. శ్రీనివాస్

(d) సంగిశెట్టి శ్రీనివాస్

Correct Choice: (**c**)

56. ఈ కింది వారిలో ఎవరు నిజాం కాలంలో నల్లగొండ నుండి 'నీలగిరి' పత్రికను ప్రచురించారు ?

(a) సురవరం ప్రతాపరెడ్డి

(b) శబ్నవీస్ వెంకటరామ నరసింహా రావు

(c) మందుమల నరసింగ రావు

(d) మాడపాటి హనుమంత రావు,

Correct Choice: (**b**)

57. ఈ కింది వారిలో ఎవరు "ప్రబంధ వాఙ్మయ వికాసం"పై సిద్ధాంత గ్రంథాన్ని ప్రచురించారు ?

(a) కాళోజీ నారాయణ రావు

(b) భోయ ధర్మయ్య.

(c) పల్లా దుర్గయ్య

(d) సామల సదాశివ

Correct Choice: (**c**)

58. ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం చందాల కేశవదాసు 140వ జన్మదినాన్ని జరుపుకుంది.అయితే అయన ?

(a) మొట్టమొదటి పేరిణీ శివతాండవ నృత్యకారుడు.

(b) భోయతెలంగాణ నుండి . మొట్టమొదటి సినిమా కళాకారుడు.

(c) మొదటి తెలుగు సినిమా గేయ రచయిత

(d) తెలంగాణ మొట్టమొదటి లఘు కథా రచయిత. ధర్మయ్య

Correct Choice: (**c**)

59. సురవరం ప్రతాప రెడ్డి తన చారిత్రాత్మక "గోల్కొండ కవుల సంచిక" ను ఏ సంవత్సరంలో ప్రచురించారు ?

(a) 1910

(b) 1925

(c) 1930

(d) 1934,

Correct Choice: (**d**)

60. భారతదేశంలో ప్రప్రథమంగా ఎలక్ట్రానికి న్యాయస్థానాన్ని (e-court)ను ఏ హైకోర్టులో ప్రారంభించారు ?

(a) ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ

(b) తమిళనాడు

(c) కర్నాటక

(d) గుజరాత్ ,

Correct Choice: (**a**)

61. ఇత్తడి కళాకండాలకు పేరొందిన తెలంగాణలోని ఏ ప్రాంతంలో మెటల్ (కాపర్) క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది ?

(a) రంగాపూర్

(b) బిద్రి

(c) పెంబర్తి

(d) నిర్మల్

Correct Choice: (**c**)

62. మాజీ ప్రధాని పి.వి. నరసింహ రావు జీవితంపై ఇటీవల విడుదలైన "హాఫ్ లయన్" పుస్తక రచయిత ఎవరు?

(a) జై రాం రమేష్

(b) వినయ్ సీతాపతి

(c) మన్మోహన్ సింగ్

(d) అరవింద్ అడిగా

Correct Choice: (**b**)

63. తెలంగాణ సాంప్రదాయ వంటకం "ఉప్పుడు పిండి" దేనిని పోలి ఉంటుంది?

(a) ఉప్మా

(b) ఊతప్ప

(c) పొంగల్

(d) కుడుములు

Correct Choice: (**a**)

64. తెలంగాణలో ప్రసిద్ధమైన పిండి వంటకాల్లో ఒకటైన 'సకినాలు/చాకినాలు" తయారీలో బియ్యపు పిండితో పాటు ఈ కింది వాటిలో దేనిని ఉపయోగిస్తారు ?

(a) నువ్వులు

(b) ఆవాలు

(c) మెంతులు

(d) రాగులు

Correct Choice: (**a**)

65. బెజవాడ విల్సన్ కు రామన్ మెగసెసె అవార్డు ఈ కింది రంగంలో చేసిన కృషికి లభించింది.

(a) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

(b) చేతుల ద్వారా మనుషుల మల విసర్జనను శుభ్రంచేసే ప్రక్రియను అంతమొందించడం,

(c) మహిళలను అక్రమ రవాణా నుండి రక్షించడం.

(d) పర్యా వరణ పరిరక్షణ

Correct Choice: (**b**)

66. "గ్లోబల్ జెండర్ గ్యా ప్ రిపోర్ట్ – 2015", భారతదేశానికి
ఈ కింది అంశంలో అధిక స్థానాన్ని ఇచ్చింది?

(a) పనిలో భాగస్వామ్యం

(b) రాజకీయాల్లో భాగస్వామ్యం

(c) అందుబాటులో ఆరోగ్యం

(d) అందుబాటులో విద్య

Correct Choice: (**b**)

67. బాల కార్మిక '(నిషే మరియు నియంత్రణ) చట్టాన్ని 2016వ సంవత్సరంలో సవరించి బాల కార్మిక వ్యవస్థను ఈ కింది వృత్తులలో తప్ప అన్నింటిలోనూ రద్దు చేసారు.

(a) బాలురు తమ కుటుంబానికి కుటుంబ వ్యాపారానికి సంబంధించి ప్రమాదకరమైన పనుల్లో తప్ప ఇతర పనులలో సహాయం చేయడం.

(b) నిర్మాణ రంగం.

(c) గృహ అవసరాలకు సంబంధించిన పని.

(d) ఇటుక బట్టీలలో పని చేయడం.

Correct Choice: (**a**)

68. 21వ భారత లా కమిషన్ అధ్యక్షులు ఎవరు ?

(a) జస్టిస్ బి.ఎస్.చౌహాన్

(b) జస్టిస్ ఎ.పి.షా

(c) జస్టిస్ డి.కె.జైన్

(d) జస్టిస్ మదన్ బి.లోకూర్

Correct Choice: (**a**)

69. వికలాంగుల (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యం ) చట్టం 1995, వారికి ఈ కింది రంగంలో 3% రిజర్వేషన్ కల్పించింది.

(a) కేంద్ర ప్రభుత్వంలోని అన్ని ఉద్యోగాలు మరియు సర్వీసులు

(b) వారికి తగినవి అని గుర్తించిన ఉద్యోగాలలో మాత్రమే

(c) చిన్న స్థాయి మరియు ప్రవేశ స్థాయి ఉద్యోగాలలో మాత్రమే

(d) డెస్క్ ఉద్యోగాలలో మాత్రమే

Correct Choice: (a)

70. తెలంగాణకు సంబంధించి మొట్టమొదటగా వాలీబాల్ క్రీడలో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డును పొందిన మహిళా క్రీడాకారిణి

(a) ఎం. సుజాత రెడ్డి
(b) యు. మాధవి రెడ్డి
(c) జి. ముళినీ రెడ్డి
(d) జరీనా బేగం

Correct Choice: (c)

71. తెలంగాణ నీటి పారుదల శాఖ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO)తో చేసుకున్న అవగాహనా ఒప్పందం దేనికి సంబంధించినది?

(a) కాకతీయుల కాలంలో నీటి చెరువుల చిరునామాను ఖచ్చితంగా కనుగొనడం.
(b) కృష్ణా నదిపైన నిర్మితమైన ప్రాజెక్టులలో నీటి నిలువలను తెలుసుకోవడానికి.
(c) తెలంగాణలో నీటి ప్రదేశాలను గుర్తించడానికి.
(d) చెరువులు మరియు రిజర్వాయర్లలో ఉన్న ఖచ్చితమైన నీటి నిలుపలను గుర్తించడానికి.

Correct Choice: (c)

72. హరితహారం యొక్క రెండవ దశను తెలంగాణ ముఖ్యమంత్రి గారు ఏ గ్రామం నుండి ప్రారంభించారు ?

(a) చిలుకూరు, రంగారెడ్డి జిల్లా
(b) గుండ్రాంపల్లి, నల్గొండ జిల్లా
(c) ఎర్రపల్లి, మెదక్ జిల్లా
(d) పోలేపల్లి, మహబూబ్ నగర్ జిల్లా

Correct Choice: (b)

73. ఓజోన్ పొర అతినీల లోహిత కిరణాలను భూమికి రాకుండా కాపాడుతుంది. ఈ కింది వాటిలో ఏది ఓజోన్ పొరకు హాని కలిగిస్తుంది?

(a) వంట చేసేందుకు కట్టెలను కాల్చడం
(b) సోడా వాటర్ సీసాలలో వాడే $CO_2$
(c) ఎరువుగా వాడే యూరియా
(d) ఎయిర్ కండిషనర్లలో వాడే క్లోరో ఫ్లోరో కార్బన్

Correct Choice: (d)

74. నేషనల్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF) కేంద్ర , ప్రభుత్వంలో ఏ మంత్రిత్వ శాఖ అధీనంలో పని చేస్తుంది?

(a) ఆర్థిక మంత్రిత్వ శాఖ
(b) హోం మంత్రిత్వ శాఖ
(c) రక్షణ మంత్రిత్వ శాఖ
(d) పర్యావరణ మంత్రిత్వ శాఖ

Correct Choice: (b)

75. అభివృద్ధి కార్యక్రమాలు విపత్తు ముప్పునకు దోహదం చేస్తాయనే వాదాన్ని ఎదుర్కొనేందుకు ఒక పద్ధతి

(a) అభివృద్ధికారక కార్యక్రమాలను తగ్గించడం.
(b) విపత్తు తీవ్రత తగ్గింపు చర్యలను ప్రధాన స్రవంతితో జతపరచడం.
(c) వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించడం.
(d) విపత్తు ముప్పు ఉన్నప్పటికీ అభివృద్ధి అనేది ముఖ్యమని ప్రచారం చేయడం.

Correct Choice: (b)

76. భూకంపాలవలె హటాత్తుగా కాకుండా, కరువు నెమ్మదిగా వచ్చే ప్రమాదం. దీన్ని ఎదుర్కొనేందుకు ఒక చర్య

(a) దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా ఆధునిక సాంకేతికత ద్వారా సేద్య జలాల వినియోగం.
(b) ప్రజలను కరువు ప్రాంతాల నుండి తరలించడం.
(c) వ్యవసాయం మీద ఆధారపడిన వారికి జీత భత్యాల సంపాదనా సామర్థ్యం పెంపు.
(d) ట్రక్కుల ద్వారా, రైళ్ళ ద్వారా నీటిని సరఫరా చేయడం.

Correct Choice: (a)

77. డిసెంబర్ 1984లో సుమారు 5 లక్షల మందికి హాని కలిగించిన భోపాల్ విపత్తుకు కారణం

(a) భూకంపం
(b) వరదలు
(c) పారిశ్రామిక ప్రమాదం
(d) సునామి

Correct Choice: (c)

78. కింద పేర్కొన్న దేశాలలో ఏ దేశానికి దేశాలకు అణు ఇంధన సరఫరా కూటమి (న్యూక్లియర్ సప్లయర్ గ్రూప్)లో సభ్యత్వం ఉంది?

a. చైనా .

b. ఇండియా .

c. ఇరాన్

d పాకిస్తాన్ .

e. ఇజ్రాయిల్

(a) a, b, c మరియు d
(b) a, c, d మరియు e
(c) a మాత్రమే
(d) C మరియు e మాత్రమే

Correct Choice: (c)

79. సింధూ నదీ జలాల ఒప్పందం (IWT) ప్రకారం భారతదేశానికి ఈ కింది నదులపై పూర్తి హక్కులు ఇచ్చినారు.

a. .చీనాబ్

b. రావి .

c,బియాస్

d. సింధు ..

e .సట్లెజ్

f. జీలం

ఈ కింది కోడ్ ద్వారా సరైన జవాబును ఎంచుకొనుము.

(a) a, b మరియు C మాత్రమే
(b) a, c మరియు d మాత్రమే .
(c) b, c మరియు e మాత్రమే
(d) a, b మరియు f మాత్రమే

Correct Choice: (**c**)

80. ఈ కింది అంశాలను గమనించుము. ....

a. భారతదేశం ఎన్.పి.టి., సి.టి.బి.టి.లపై సంతకం చేయలేదు, ఆమోదించనూ లేదు.

b. భారతదేశం ఎన్.పి.టి. పై సంతకం చేసింది కానీ సి.టి.బి.టి. పై చేయలేదు. మరియు రెండింటినీ ఆమోదించలేదు.

పైన ఇవ్వబడిన అంశాలలో ఏదిఎప సరైనది(వి) ?

(a) a మాత్రమే
(b) bమాత్రమే .
(c) a, b రెండూ
(d) a కాదు b కాదు

Correct Choice: (**a**)

81. భారత్ మరియు మయన్మార్ల సంయుక్త "కాలదాన్ మల్టీ మోడల్ ట్రాన్స్పోర్ట్ ట్రాన్సిట్ ప్రాజెక్ట్" లో ఈ కింది వానిలో ఏ రవాణా సౌకర్యాలు ఉన్నాయి?

a. రోడ్డు

b. రైల్వే

c. నౌకాయానం

d. అంతర్గత నీటి రవాణా

ఈ కింది కోడ్ల ద్వారా సరైన జవాబును ఎంచుకొనుము

(a) a, b, c మాత్రమే
(b) a, c, d మాత్రమే
(c) b, c, d మాత్రమే .
(d) a, b, c, d

Correct Choice: (**b**)

82. బ్రిక్స్ (BRICS) దేశాల సమూహానికి 2016వ సంవత్సరానికి అధ్యక్షత వహించే దేశం

(a) భారతదేశం
(b) చైనా
(c) దక్షిణ ఆఫ్రికా
(d) బ్రెజిల్

Correct Choice: (**a**)

83. 2016 లో బ్రెజిల్‌లోని రియో డి జెనేరోలో జరిగిన ఒలంపిక్ క్రీడల థీమ్ ఏమిటి?

(a) ఐక్యత మరియు విజ్ఞానం
(b) సమానత్వం మరియు సమానత
(c) సామాజిక న్యాయం
(d) శాంతి మరియు పర్యావరణం

Correct Choice: (**d**)

84. 2016లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో నరేంద్ర మోడీ ఈ కింది వారిలో ఎవరి జ్ఞాపకార్థం మ్యూజియం నిర్మించి అంకితమిస్తానని వాగ్దానం చేసాడు?

(a) మొఘలులు
(b) రాజపుత్రులు
(c) గిరిజన స్వాతంత్ర్య యోధులు
(d) ఇండియన్ నేషనల్ ఆర్మీ

Correct Choice: (**c**)

85. ప్రవర అనునది ఈ కింది నది యొక్క ఉపనది

(a) గోదావరి
(b) కృష్ణా
(c) కావేరి
(d) తపతి

Correct Choice: (**a**)

86. కేంద్ర మంత్రి మేనకా గాంధీ చేతుల మీదుగా ఇటీవల ' POCSO ఈ . బాక్స్' అనే ఆన్లైన్ ఫిర్యాదు వ్యవస్థ ప్రారంభించబడింది. దీని ప్రకారం కింది నేరాలను చేసిన వారిపై సులువుగా మరియు ప్రత్యక్షంగా ఫిర్యాదు చేయవచ్చు.

(a) పెంపుడు జంతువులను బాధించడం
(b) పర్యావరణాన్ని బాధించడం
(c) బాలలపట్ల లైంగిక నేరాలు
(d) నిర్భయ చట్టం ప్రకారం లైంగిక నేరాలు

Correct Choice: (**c**)

87. వ్యాపారాత్మకంగా గర్భాన్ని అద్దెకివ్వడాన్ని నిరోధించడానికి ఈ మధ్య కేంద్ర మంత్రివర్గం సర్రోగసీ నియంత్రణ బిల్లు-2016కు ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు సంబంధించి కింది వాటిలో ఏది/ఏవి సరైనది(వి) ?

a. ఇది మన దేశంలో సర్రోగసిని నిషేధిస్తుంది.

b. ఇది వ్యాపారాత్మక సర్రోగసీని, దానికి సంబంధించిన మానవ పిండాలను అమ్మడం మరియు కొనడాన్ని నిషేధిస్తుంది. .

c. కొన్ని నిబంధనలకు లోబడి ఇది నైతికపరమైన సర్రోగసీని పిల్లలు లేని తల్లిదండ్రుల కొరకు ఆసుమతి ఇస్తుంది. ఇది విదేశీయులు, స్వలింగ సంపర్క జంటలు, పెళ్లి కాకుండా సహజీవనం చేస్తున్న జంటలు మరియు ఒంటరిగా ఉంటున్న వ్యక్తులు సర్రోగసీ ద్వారా పిల్లల్ని కనడాన్ని నిషేదిస్తుంది.

కోడులు:

(a) a మాత్రమే
(b) b మాత్రమే
(c) c మాత్రమే
(d) c మరియు d

Correct Choice: (**d**)

88. భూగర్భజల అభివృద్ధి స్థాయి అధికముగా గల రాష్ట్రం

(a) గుజరాత్
(b) పంజాబ్
(c) జమ్మూ & కాశ్మీర్
(d) మహారాష్ట్ర

Correct Choice: (**b**)

89. 2016 రియో ఒలంపిక్స్ లో నూతనంగా ప్రవేశపెట్టబడని ఆట ఏది?

(a) వాటర్ పోలో
(b) కైట్ సర్ఫింగ్
(c) సెవన్స్ రగ్బీ
(d) గోల్ఫ్

Correct Choice: (**b**)

90. దక్షిణ భారతదేశంలోని నీలగిరి కొండలకు దక్షిణ చివరన ఉన్న కనుమ ఏది?

(a) పాల్ఘాట్ సందు
(b) బోర్ఘాట్ కనుమ
(c) ఉదక సందు
(d) కూర్గ్ కనుమ

Correct Choice: (**a**)

91. ఆసియా ఖండంలో బ్రహ్మపుత్ర నది వివిధ దేశాలలో ప్రవహిస్తుంది. ఆ దేశాలు ఏవి?

(a) నేపాల్, భూటాన్, భారత్ మరియు చైనా
(b) టిబెట్, చైనా, భూటాన్ మరియు భారత్
(c) చైనా, భారత్, భూటాన్ మరియు బంగ్లాదేశ్
(d) టిబెట్, చైనా, భారత్ మరియు బంగ్లాదేశ్

Correct Choice: (**d**)

92. భారతదేశంలో ప్రస్తుతం మూడు బంగారు గనులు పని చేస్తున్నాయి. వాటిలో ఒకటి

(a) హిరాబుద్ధిని, జార్ఖండ్ ,
(b) కోలార్, కర్ణాటక
(c) సింగ్రా, పశ్చిమ బెంగాల్
(d) సాంగ్లి, మహారాష్ట్ర

Correct Choice: (**b**)

93. భారత్ నైరుతి ప్రాంతంలో ఉన్న అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఏది ?

(a) కల్సుబాయి శిఖరం, మహారాష్ట్ర
(b) సోన్సోగర్ శిఖరం, గోవా
(c) దొడ్డబెట్ట శిఖరం, తమిళనాడు
(d) ఆనైముడి శిఖరం, కేరళ "

Correct Choice: (**d**)

94. హిమాలయ పర్వతాలు ఈ కింది ఐదు దేశాలలో వ్యాపించి ఉన్నాయి.

(a) భూటాన్, ఇండియా, నేపాల్, చైనా మరియు పాకిస్తాన్
(b) భూటాన్, ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, చైనా మరియు పాకిస్తాన్
(c) భూటాన్, ఇండియా, నేపాల్, ఇండోనేషియా మరియు పాకిస్తాన్
(d) ఆస్ట్రేలియా, ఇండియా, నేపాల్, చైనా మరియు పాకిస్తాన్

Correct Choice: (**a**)

95. కారాకోరం (నల్లటి పర్వతాలు) ఈ కింది వాటిలో భాగం

(a) హిమాలయాలు
(b) వింధ్య మరియు సాత్పురా పర్వత శ్రేణులు
(c) నీలగిరులు
(d) భారత్ మరియు పాకిస్తాన్ మధ్య శ్రేణులు

Correct Choice: (**a**)

96. భారతదేశంలో ఋతుపవన వాతావరణానికి కారణాలు ఏమిటి?

I. ప్రదేశం

II. ఉష్ణోగ్రతా భేదాలు

III. ఊర్ధ్వ వాయు ప్రసరణం

IV. అంతర ఉష్ణ ప్రాంతాల సమ్మేళనం

కోడులు:

(a) I మాత్రమే
(b) II, III మాత్రమే
(c) II , III & IV మాత్రమే
(d) I, II, III & IV

Correct Choice: (**d**)

97. ఈ మధ్య భారతదేశంలో అత్యధిక వార్షిక వర్షపాతం ఎక్కడ నమోదు అయ్యింది ?

(a) నామ్చీ , సిక్కిం
(b) మాసిన్రాం, మేఘాలయ
(c) చంబా, హిమాచల్ ప్రదేశ్
(d) చిరపుంజి, పశ్చిమ బెంగాల్

Correct Choice: (**b**)

98. ఉత్తరాఖండ్లోని జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనం దేనితో సంబంధం కలిగి ఉంది?

(a) ఔషధ మొక్కలు
(b) పక్షులు
(c) వన్య ప్రాణులు
(d) సీతాకోక చిలుకలు

Correct Choice: (**c**)

99. సర్గాసో సముద్రం గల మహాసముద్రం

(a) ఉత్తర అట్లాంటిక్
(b) దక్షిణ అట్లాంటిక్
(c) ఉత్తర పసిఫిక్
(d) దక్షిణ పసిఫిక్

Correct Choice: (**a**)

100. ఇటీవల విడుదలైన బ్లాక్ బస్టర్ సినిమా 'కబాలి', ఆ సినిమా హీరో 'మై ఫాదర్ బాలయ్య' అనే పుస్తకాన్ని చదివే ప్రారంభ సన్నివేశంతో మొదలవుతుంది. ఈ పుస్తకానికి తెలంగాణతో ఉన్న సంబంధం ఏమిటి ?

(a) దీనిలో తెలంగాణకు సంబంధించిన వలస కార్మికులు దుబాయిలో ఎదుర్కొంటున్న కష్టాలను వివరించడం జరిగింది.
(b) ఇది తెలంగాణ కొరకు జరిగిన ఉద్యమాలను వివరిస్తుంది.
(c) దీనిలో ఒక కరీంనగర్ దళిత కుటుంబం హైదరాబాదుకు వలస వెళ్ళినప్పటి జీవిత కథను వివరించడం జరిగింది.
(d) దీనిలో ఒక కరీంనగర్ దలిత కుటుంబం మలేషియాకు వలస వెళ్ళినప్పటి జీవిత కథను వివరించడం జరిగింది

Correct Choice: (**c**)

101. "ఎం.ఎస్.ధోనీ : ద అటోల్డ్ స్టోరీ" సినిమాలో క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని పాత్రను సుశాంత్ సింగ్ రాజ్ పుత్ పోషించారు. ఈ సినిమాకు దర్శకుడు ఎవరు ?

(a) అనిరుద్ధ రాయ్ చౌదరి
(b) గౌరీ షిండే
(c) నీరజ్ పాండే
(d) టీను సురేష్ దేశాయ్

Correct Choice: (**c**)

102. తమిళ సినిమా పరిశ్రమను కోలీవుడ్ అనీ, మళయాళ సినిమా పరిశ్రమను మోలీవుడ్ అని పిలుస్తారు. బెంగాలీ సినిమా పరిశ్రమ ఏ పేరుతో ప్రసిద్ధమైనది?

(a) బాలీవుడ్
(b) టాలీవుడ్
(c) జాలీవుడ్
(d) దాలీవుడ్

Correct Choice: (**b**)

103. చనఖ – కొరటా గ్రామాలు ఏ నదీ తీరంలో ఉన్నాయి?

(a) పెన్ గంగా నది
(b) గోదావరి నది
(c) ప్రాణహిత నది
(d) మానేరు నది

Correct Choice: (**a**)

104. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కింది ఆసియా దేశాన్ని మలేరియా రహిత దేశంగా ఇటీవల ప్రకటించింది ?

(a) శ్రీలంక
(b) పాకిస్తాన్
(c) నేపాల్
(d) బంగ్లాదేశ్

Correct Choice: (**a**)

105. 4G సెల్ ఫోన్లలో 'LTE టెక్నాలజీని ఉపయోగిస్తారు. LTE అనగా

(a) లాంగ్ టర్మ్ ఎవల్యూషన్
(b) లైసెనింగ్ టెక్నాలజీ ఇంజనీరింగ్
(c) లోకల్ టెలికాం ఎవల్యూషన్
(d) లిబరల్ ట్యూనింగ్ ఎవల్యూషన్

Correct Choice: (**a**)

106. ఇటీవల శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ "సత్యం (SATYAM)" అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?

(a) భారతదేశంలోని అన్ని న్యాయస్థానాలలో సత్యశోధక పరీక్షలను నిర్వహించడం.
(b) ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో అనుసంధించడం.

(c) భారతదేశంలో మేధోసంపత్తి హక్కులను పరిరక్షించడం.

(d) యోగ మరియు ధ్యానంలకు సంబంధించిన పరిశోధనలను బలోపేతం చేయడం.

Correct Choice: (**d**)

107. ఇద్దరు శాస్త్రవేత్తల పేర్లను కలిపి నామకరణం చేసిన అణువు బోసిస్ (BOSON). వీరిలో ఒకరు ఐన్ స్టీన్. రెండవ భారతీయ శాస్త్రవేత్త పేరు?

(a) సత్యేంద్రనాథ్ బోస్

(b) లోకేంద్రనాథ్ బోస్

(c) శరత్ చంద్ర బోస్

(d) జగదీశ్ చంద్ర బోస్

Correct Choice: (**a**)

108. భారతీయ సంతతికి చెందిన పలువురు నోబెల్ బహుమతి గ్రహీతలున్నారు. ఈ కింది వారిలో ఎవరు నోబెల్ బహుమతి గ్రహీత కాదు?

(a) సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్

(b) హరగోబింద్ ఖురానా

(c) శ్రీనివాస రామానుజన్

(d) వెంకటరామన్ రామకృష్ణన్

Correct Choice: (**c**)

109. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన మొదటి అణు రియాక్టర్ పేరు ?

(a) అప్సర

(b) మేనక

(c) కామిని

(d) రోహిణి,

Correct Choice: (**a**)

110. 'స్మైలింగ్ బుద్ధా" అనే కోడ్ పేరుతో మొదటి అణు పరీక్ష రాజస్థాన్ లో జరిగిన సంవత్సరం ?

(a) 1968

(b) 1974

(c) 1982

(d) 1995

Correct Choice: (**b**)

111. భారతీయ అణు కార్యక్రమ పితామహుడిగా ఎవరిని పిలుస్తారు?

(a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం

(b) విక్రం సారాభాయ్

(c) హోమీ జె. బాబా

(d) యు.ఆర్. రావు

Correct Choice: (**c**)

112. 2016లో భారత ప్రధాని మరియు రష్యా దేశ అధ్యక్షుడిచే జాతికి అంకితం చేయబడిన అణుశక్తి తయారీ ప్లాంట్ ఎక్కడ ఉంది?

(a) తారాపూర్, మహారాష్ట్ర

(b) కుడంకులం, తమిళనాడు

(c) బల్సాపూర్, ఒడిషా

(d) జైసల్మేర్, రాజస్థాన్

Correct Choice: (**b**)

113. అణు రియాక్టర్లలో ఉపయోగించే భారజలాన్ని తయారుచేసే ప్లాంటు తెలంగాణలో ఎక్కడ ఉంది?

(a) నల్గొండ

(b) నిర్మల్

(c) మహబూబ్ నగర్

(d) మణుగూరు

Correct Choice: (**d**)

114. భారతదేశం 1975లో కాస్మోస్ ద్వారా రష్యా నుండి రోదసీలోకి ప్రయోగించిన కృత్రిమ ఉపగ్రహం పేరు

(a) భాస్కర

(b) వరాహమిహిర

(c) రోహిణి

(d) ఆర్యభట్ట

Correct Choice: (**d**)

115. భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడిగా ఎవరిని పిలుస్తారు?

(a) హోమీ జె. బాబా

(b) డాక్టర్ ఎ.ఎస్. రావు

(c) విక్రం సారాభాయి

(d) ఎ.పి.జె. అబ్దుల్ కలాం

Correct Choice: (**c**)

116. స్వదేశీ పరిజ్ఞానంతో HAL రూపొందించిన తేలికపాటి యుద్ధ విమానం పేరు ?

(a) గరుడ

(b) సూర్య

(c) ఆకాష్

(d) తేజస్

Correct Choice: (**d**)

117. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తయారు చేసిన రాకెట్ ఇంజన్ ద్వారా 2211 కిలోగ్రాముల బరువు గల INSAT-3DR ఉపగ్రహాన్ని ఇస్రో సెప్టెంబర్ 2016లో కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఆ ఇంజన్ పేరు ?

(a) హైడ్రోజెనిక్

(b) క్రయోజెనిక్

(c) పైరోజెనిక్

(d) ఏరోజెనిక్

Correct Choice: (**b**)

118. రష్యా సహకారంతో తయారు చేసిన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి భారత్, రష్యా దేశాలలోని రెండు నదుల పేర్లు కలిపి పెట్టిన పేరు

(a) బ్రహ్మాస్త్ర

(b) బ్రహ్మాండ

(c) బ్రహ్మోస్

(d) బ్రహ్మోస్త్రవ

Correct Choice: (**c**)

119. 2006 సంవత్సరంలో నాసా ప్రయోగించిన అంతరిక్ష నౌకలో 195 రోజులు గడిపి రికార్డ్ సృష్టించిన భారతీయ సంతతికి చెందిన మహిళ ?

(a) కల్పనా చావ్లా

(b) సునీతా విలియమ్స్

(c) నీర్జా భానోట్

(d) వినితా కౌర్

Correct Choice: (**b**)

120. HIB వ్యాక్సిన్ ను సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసింది. ఆది ఎక్కడ ఉంది ?

(a) చెన్నై

(b) బెంగళూరు

(c) ముంబై

(d) పూనే

Correct Choice: (**d**)

121. ఈ మధ్య కాలంలో కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ ఆండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్.) బి.జి.ఆర్-34 పేరుతో కొత్త ఆయుర్వేద ఔషధాన్ని ప్రవేశ పెట్టింది. ఇది దేనిని నియంత్రిస్తుంది ?

(a) రక్తపోటు

(b) క్యాన్సర్

(c) డయబెటిస్

(d) థైరాయిడ్

Correct Choice: (**c**)

122. మొదట అధికారిక గుర్తింపు రాకపోయినా, సుభాష్ ముఖోపాధ్యాయ 3 అక్టోబర్, 1978న భారతదేశపు మొదటి మరియు ప్రపంచపు రెండవ టెస్ట్ ట్యూబ్ బేబిని సృష్టించాడు. ఆ బేబీ పేరు ?

(a) దుర్గ

(b) ఇందిర

(c) మాయ

(d) లక్ష్మి

Correct Choice: (**a**)

123. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇండియా వివిధ రంగాలలో విజయాలు సాధించింది. వీటికి విప్లవాలుగా నామకరణం చేశారు. ఈ కింది విప్లవాలను వాటి సంబంధిత రంగాలతో జతపరచండి ?

| **విప్లవం** | **ప్రదేశం/రంగం** |
|---|---|
| a. వెండి విప్లవం | నూనె విత్తనాల ఉత్పత్తి |
| b. పసుపు పచ్చ విప్లవం | మత్స్య సంపద |
| c. నీలి విప్లవం | బంగాళాదుంపల ఉత్పత్తి |
| d. గుండ్రటి విప్లవం | గుడ్ల ఉత్పత్తి |

(a) a-3 , b-2 , c-1 , d-4

(b) a-2, b-3 , c-1 , d-4

(c) a-4 , b-3 , c-2 , d-1

(d) a-4 , b-1 , c-2, d-3

Correct Choice: (**d**)

124. కింది పట్టిక స్వదేశీ సాంకేతికతతో తయారుచేయబడిన క్షిపణులు, వాటి లక్ష్యాలను సూచిస్తుంది. క్షిపణితో దాని అనుబంధ లక్ష్యాన్ని జతపరచండి ?

| **క్షిపణి** | **లక్ష్యం** |
|---|---|
| a. పృథ్వీ-1 | 1 . భూతలం నుండి భూతలంకు |
| b. ఆకాష్ | 2. సముద్రం నుండి భూతలం లేదా భూతలం నుండి సముద్రం |
| c. అగ్ని-3 | 3. సముద్రం నుండి భూతలానికి |
| d. ధనుష్ | 4. భూతలం నుండి గగనానికి |

(a) a-1 , b-2 , c-3 , d-4

(b) a-1 , b-3 , c-4 , d-2

(c) a-2 , b-4 , c-3 , d-1

(d) a-3 , b-1 , c-2 , d-4

Correct Choice: (**c**)

125. ఆలీసాగర్ జింకల పార్కు ఉన్న జిల్లా ?

(a) నిజామాబాద్ .

(b) కరీంనగర్

(c) మెదక్

(d) ఆదిలాబాద్

Correct Choice: (**a**)

126. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విస్తృతంగా ఉన్న నేలలు ?

(a) ఒండ్రుమట్టి నేలలు

(b) నల్లరేగడి నేలలు

(c) ఎర్ర నేలలు

(d) చిత్తడి నేలలు

Correct Choice: (**c**)

127. కన్యాకుమారి ఎక్కడ ఉన్నది ?

(a) కర్కాటక రేఖకు ఉత్తరంగా

(b) భూమధ్య రేఖకు దక్షిణంగా

(c) మకర రేఖకు దక్షిణంగా

(d) భూమధ్య రేఖకు ఉత్తరంగా

Correct Choice: (**d**)

128. ఈ కింది వానిలో ఏ రెండు జిల్లాలు ప్రాణహిత- చేవెళ్ళ ఎత్తిపోతల పథకం కిందకు రావు?

(a) ఖమ్మం – మహబూబ్ నగర్

(b) మహబూబ్ నగర్ – మెదక్

(c) నల్గొండ – రంగారెడ్డి

(d) ఖమ్మం – కరీంనగర్

Correct Choice: (**a**)

129. తెలంగాణలో అత్యంత జల విద్యుత్ సామర్థ్యం గల ప్రాజెక్ట్ ?

(a) శ్రీశైలం ఎడమ గట్టు

(b) నాగార్జున సాగర్

(c) శ్రీరాం సాగర్

(d) జూరాల ప్రాజెక్ట్

Correct Choice: (**a**)

130. ఈ కింది వాటిలో ఏది కావేరీ నది యొక్క ఉపనది కాదు ?

(a) హేమవతి

(b) షింశ

(c) అర్కవతి

(d) ఇంద్ర

Correct Choice: (**d**)

131. 2011వ జనాభా లెక్కల ప్రకారం కేరళ రాష్ట్రం తర్వాత అత్యధిక అక్షరాస్యత సాధించిన రాష్ట్రం ఏది ?

(a) లక్షద్వీప్

(b) గోవా

(c) ఢిల్లీ

(d) త్రిపుర

Correct Choice: (**a**)

132. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రైల్వే బడ్జెట్ ను సాధారణ బడ్జెట్లో కలిపి 2017–2018వ సంవత్సరం నుండి ఒకే బడ్జెట్ ను రూపొందించాలని నిర్ణయించింది. ఇది గత ఎన్ని సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయానికి ముగింపు ?

(a) 92 సం.రాలు

(b) 94 సం.రాలు

(c) 97 సం.రాలు

(d) 98 సం.రాలు

Correct Choice: (**a**)

133. 2016 రియో ఒలంపిక్ క్రీడల్లో ముందెన్నడూ లేనప్పటి రికార్డును నెలకొల్పిన క్రీడాకారుడు ఉసేన్ బోల్ట్ యొక్క నిక్ నేమ్ ఏది?

(a) థండర్ బోల్ట్

(b) లైటెనింగ్ బోల్ట్

(c) ఆఫ్రికా హరికేన్

(d) గోల్డెన్ బోల్ట్

Correct Choice: (**b**)

134. క్రీడల్లో ముందెన్నడూ లేనప్పటి రికార్డును నెలకొల్పిన క్రీడాకారుడు ఉసేన్ బోల్ట్ యొక్క నిక్ నేమ్ ఏది ?

(a) థండర్ బోల్ట్

(b) లైటెనింగ్ బోల్ట్

(c) ఆఫ్రికా హరికేన్

(d) గోల్డెన్ బోల్ట్

Correct Choice: (**d**)

135. భారతదేశంలోని ఏ రాష్ట్రం నేరస్తుల DNA సూచిక వ్యవస్థను మొట్టమొదట ప్రవేశ పెట్టింది ?

(a) బీహార్

(b) ఆంధ్ర ప్రదేశ్

(c) చండీఘర్

(d) తెలంగాణ

Correct Choice: (**b**)

136. ఇటీవల భారతదేశం బరాక్-8 అనే ఉపరితలం నుండి ఆకాశంలోకి ప్రయోగించే క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. దీనిని ఏ దేశ సహకారంతో రూపొందించారు ?

(a) ఇరాన్
(b) ఇజ్రాయిల్
(c) USA
(d) రష్యా

Correct Choice: (**b**)

137. ప్రపంచంలోనే అత్యుత్తమ బాక్సర్‌గా పేరు పొందిన మహమ్మద్ అలీ ఇటీవల మరణించారు. ఆయన ఏ దేశ జాతీయుడు ?

(a) దక్షిణ ఆఫ్రికా
(b) యు.ఎస్.ఎ
(c) భారత దేశం
(d) పాకిస్తాన్

Correct Choice: (**b**)

138. ఇటీవల నేపాల్ ప్రధానమంత్రిగా ఎన్నిక కాబడిన వారు ఎవరు?

(a) గిరిజా ప్రసాద్ కోయిరాలా
(b) పుష్ప కుమార్ దహల్ ప్రచండ
(c) బాబూరామ్ భటారాయ్
(d) కెపి. శర్మ ఓలి

Correct Choice: (**d**)

139. What is the meaning of the idiom 'burn the midnight oil?

(a) Extracting oil during night from oil wells
(b) Using kerosene for lighting the lamps
(c) To study or work until late night
(d) Stealing something during night

Correct Choice: (**c**)

140. Which of the following is the nearest meaning of the word 'IMMINENT' ?

(a) Intermediary
(b) Immediately
(c) Being important for a long time
(d) Likely to happen very soon

Correct Choice: (**d**)

141. Identify the pair in which the verb and its past form are not correctly matched.

(a) Catch – Caught
(b) Choose – Chose
(c) Bring – Brought
(d) Throw – Throwed

Correct Choice: (**d**)

142. A study carried **by the All India Institute of Medical Sciences pegs the number of neonatal deaths** 58,000 in 2013.

(a) out, at
(b) in, about
(c) about, nearly
(d) regarding, at

Correct Choice: (**d**)

143. సూచనలు : ఈ ప్రశ్నలో వృత్తంలో ఉన్న సంఖ్యకు దాని చుట్టూ ఉన్న అంకెలకు ఒక సంబంధం ఉంది. ప్రశ్నార్థక (?) స్థానంలో ఏ అంకె వస్తుంది ?




(a) 1
(b) 2
(c) 3
(d) 4

Correct Choice: (**a**)

144. వ్యవసాయానికి సేద్యపు నీటిని అందించే నిమిత్తం యమునా, సట్లెజ్ నదులకు కాలువలను నిర్మించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ?

(a) ఇల్ టుట్ మిష్
(b) ఫిరోజ్ షా తుగ్లక్
(c) బాల్బన్
(d) మొహమ్మద్ బిన్ తుగ్లక్

Correct Choice: (**b**)

145. జాబితా -A లో ఇచ్చిన వ్యక్తులను జాబితా - B లో ఇచ్చిన ఉద్యమాలతో జతపరచండి ?

| **జాబితా**-A | **జాబితా**-B |
|---|---|

| జాబితా–A | జాబితా–B |
|---|---|
| a. కన్నెగంటి హనుమంతు | 1. క్విట్ ఇండియా ఉద్యమం |
| b. రాజగోపాలాచారి | 2. సైమన్ కమిషన్ను హిష్కరణ |
| c. అరుణా అసఫ్ అలీ | 3. పల్నాడు అటవీ సత్యాగ్రహం |
| d. టంగుటూరి ప్రకాశం | 4. శాసనోల్లంఘనోద్యమం |

(a) a–2, b–1, c–4, d–3
(b) a–4, b–2, c–3, d–1
(c) a–3, b–4, c–1, d–2
(d) a–1, b–3,c–2, d–4

Correct Choice: (**c**)

146. కింద జాబితా – A లో ఇచ్చిన వాటిని జాబితా – B లో ఉన్న వాటితో జతపరచండి.

| జాబితా – A | జాబితా –B |
|---|---|
| a. బడ్జెట్ పై చర్చించేందుకు పాలనా విషయాలను ప్రశ్నించేందుకు శాసన సభ్యులకు హక్కు ఇవ్వబడింది. | 1. 1909 చట్టం |
| b.మత వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. | 2. 1919 చట్టం |
| c. రాష్ట్రాల్లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది | 3. 1935 చట్టం |
| d. కేంద్రంలో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. | 4. భారత కౌన్సిళ్ళ చట్టం 1892 |

కోడులు :

(a) a–1, b–3, c–4, d–2
(b) a–2, b–3, c–1, d–4
(c) a–4, b–1, c–2, d–3
(d) a–3, b–4, c–1, d–2

Correct Choice: (**c**)

147. సాయుధ తిరుగుబాటును ప్రబోధిస్తూ దాని ప్రచారానికై వందేమాతరం' అనే పత్రికను ప్రారంభించింది ?

(a) ఒబైదుల్లా
(b) లాలా హరదయాళ్
(c) వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ
(d) మాడం కామా

Correct Choice: (**b**)

148. ఈద్-ఉల్-ఆజా పండుగను ఏమని పిలుస్తారు?

(a) రంజాన్
(b) మొహర్రం
(c) బక్రీద్
(d) మహమ్మద్ ప్రవక్త జన్మదినం!

Correct Choice: (**c**)

149. వ్యవసాయ పనులలో 'కల్లం ' అనగా ?

(a) గడ్డి నుండి ధాన్యాన్ని వేరుచేసే స్థలం
(b) ధాన్యాన్ని నిలువ ఉంచే స్థలం
(c) నీటిని నిలువ ఉంచే స్థలం
(d) గడ్డి భూమి

Correct Choice: (**a**)

150. 4 సె.మీ పార్శ్వా న్ని కలిగి ఉన్న ఒక కొయ్య ఘనానికి వివిధ రంగులు అద్దారు. ఒక వ్యతిరేక ఉపరితల జతకు ఎర్రరంగును, ఇంకో వ్యతిరేక ఉపరితల జతకు ఆకుపచ్చ రంగును, మిగిలిన వ్యతిరేక ఉపరితల జతకు నీలం రంగును అద్దారు. ఇప్పుడు ఈ ఘనాన్ని 64 సమాన 1 సె.మీ పార్శ్వాన్ని కలిగి ఉన్న చిన్నఘనాలుగా కోస్తే ఎన్ని చిన్న ఘనాలకు ఏ రంగూ ఉండదు ?

(a) 4
(b) 8
(c) 12
(d) నిర్ణయించలేము

Correct Choice: (**c**)